క్లుప్తంగా

క్యాన్సర్ రోగికి ఆర్థిక సాయం



సాయాన్ని అందజేస్తున్న సభ్యులు

సంతబొమ్మాళి: మండలంలోని కాపు గోదాయవలస గ్రామానికి చెందిన తామాడ సింహాద్రి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ. 15 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని బాధితురాలికి సోమవారం అందజేసి అండగా నిలిచారు.

నేడు సోంపేట మండల సమావేశం

సోంపేట: మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం పది గంటల నుంచి నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో బెందాళం వెంకటరమణ సోమవారం తెలిపారు.ఎంపీపీ నిమ్మన దాస్ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి అధికారులు, సభ్యులు హాజరు కావాలని కోరారు.

ముగిసిన గ్రిగ్స్ పోటీలు



జోనల్ స్థాయి పోటీలకు అర్హత సాధించిన వాలీబాల్ జట్టు

ఇచ్ఛాపురం: మండలస్థాయి గ్రిగ్స్ క్రీడా పోటీలు సోమవారంతో ముగిశాయి. మున్సిపాలిటీ పరిధి సురంగి రాజా క్రీడా మైదానంలో శనివారం పోటీలు ఆరంభమయ్యాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను చూపడం ద్వారా జోనల్‌స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ముగింపు కార్యక్రమంలో జోనల్-1 వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె.పద్మనాభంరెడ్డి, మండంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



సామగ్రిని అందజేస్తున్న ఎంఈవో జొరాడు

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.జొరాడు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఎస్ఎస్ఏ ద్వారా అందజేసిన క్రీడా పరికరాలను విద్యావనరుల కేంద్రం వద్ద ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం అందజేశారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సోంపేట: బ్యాంకు లావాదేవీల్లో జరిగే సైబర్ నేరాలకు గురికాకుండా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సోంపేట డీసీసీబీ మేనేజర్ ఎస్.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బ్రాంచి అధికారులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ యాప్‌లు, ఆన్‌లైన్ షాపింగ్‌లో జరిగే అక్రమాలపై వివరించారు. వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు, బ్రాంచిఫీల్డ్ ఆఫీసర్ జి. నవీన్‌కుమార్, సోంపేట, కంచిలి సీఈవోలు బి. రామారావు, నారాయణరావు పాల్గొన్నారు.

స్పందనకు 28 వినతులు



వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమార్

టెక్కలి రూరల్: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 28 వినతులు అందాయి. హుద్‌హుద్ ఇల్లు మంజూరు చేయాలని టెక్కలి రెడ్డిక వీధికి చెందిన గంగి సోములమ్మ వినతి అందించారు. మూలపేట పోర్టు భూములకు అక్కడ గ్రామస్తులకు ఇచ్చిన విధంగానే తమకు పరిహారం ఇవ్వాలని ఆర్మీ ఉద్యోగులు కొంతమంది సబ్ కలెక్టర్ నూరుల్ కమార్‌ను కోరారు.

ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలి

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రభుత్వ ఉద్యోగాలకు జనరల్ అభ్యర్థుల వయోపరిమితి 18 నుంచి 47 ఏళ్లకు పెంచాలని సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరి మల్లేశ్వరరావు కోరారు. ఏపీపీఎస్సీ జాబ్ క్యాలెండర్ ఆలస్యం కావడంతో నిరుద్యోగుల వయోపరిమితి అర్హత వయస్సు దాటిపోవడంతో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

చరిత్ర పుటల్లో ప్రజా సంకల్పయాత్ర



ఇచ్ఛాపురం రూరల్: విజయస్థూపం వద్ద కేక్ కట్ చేస్తున్న సాయిరాజ్



నందిగాం: పెదద్తామరాపల్లి నుంచి కర్లపూడికు పాదయాత్ర చేస్తున్న పేరాడ తిలక్ తదితరులు



సంతబొమ్మాళి: సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం సమన్వయకర్త సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: కోట్లాది మంది తెలుగు ప్రజల మనసులు గెలుస్తూ.. మీకు నేనున్నానంటూ భరోసా నింపేందుకు సాగిన ప్రజా సంకల్పయాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ప్రజా సంకల్పయాత్ర ప్రారంభానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపాయలో వేసిన తొలి అడుగుకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం లొద్దపుట్టి విజయ స్థూపం వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రలో రెండు కోట్ల మందిని ప్రత్యక్షంగా కలుసుకున్నారన్నారు. అప్పట్లో ఇచ్చిన మాట కోసం ఇప్పుడు అహోరాత్రులు కష్టబడుతూ శతశాతం సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రజా సంకల్ప విజయ స్థూనం సాక్షిగా రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్‌కు ముఖ్యమంత్రిగా మరోసారి పట్టం కడతారన్నారు. ఈ సందర్భంగా ఆరు కేజీల విజయ సంకల్పయాత్ర కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతీదివ్య, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, కడియా ప్రకాష్, వజ్జ మృత్యుంజయం, ప్రకాశరావు పట్నాయక్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, చాట్ల లోహిదాసు, తిప్పన నాగరాజు, తాడి ఆదిరెడ్డి, ఆశి పురుషోత్తమరెడ్డి, జల్లు యుగంధర్, సాలిన ఢిల్లీ, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, పిన్నింటి తిలక్, ప్రత్తి అన్వేష్, పిలక సంతూ, నీలాపు ఢిల్లీ,నర్తు శివాజీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు జగన్

టెక్కలి రూరల్: ప్రజల కష్టాలను తెలుసుకుని వాటిని తీర్చిన ప్రజానాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకుడు సంపతిరావు రాఘవరావు అన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్లు



టెక్కలి రూరల్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పూర్తిచేసుకున్న సందర్భంగా పట్టణంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పేరుతో రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన హామీల్లో 90 శాతానికిపైగా నెరవేర్చారన్నారు. గతంలో ఎన్నడు ఇచ్చిన హామీలు నెరవేర్చిన నాయకులను చూడలేదన్నారు. కేవలం వైఎస్ రాజశేఖరరెడ్డి తరువాత అయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది హరి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గుజ్జు మోహన్ రెడ్డి, బందపల్లి రాకేష్, రఘుపాత్రుని మురళి, అప్పలస్వామి, దల్లి



కోటబొమ్మాళి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

లోకేష్, టెక్కలి ఉప సర్పంచ్ జి.అప్పలరెడ్డి, ఎస్.అప్పలరెడ్డి, తిరుమలరెడ్డి, పి.శ్రీను, రామకృష్ణ, అప్పలనాయుడు, రాహుల్‌కుమార్, పి.సోమేష్, మల్లన్న, బి.శ్రీను, కామన్న, యోగి, బి.కుర్మారావు, సంజీవ్, కె.కామేష్, వి.తవిటయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

సంతబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి అన్నారు. ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించి ఆరేళ్లు గడిచిన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఎం జగన్ చిత్ర పటానికి పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నార. రానున్న ఎన్నికల్లో ఆయనకు అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, ఎం.భాస్కరరెడ్డి, అప్పన్న అంగ జనార్దన్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల మేలు కోసమే..

నందిగాం: ప్రజల మేలు కోసమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర చేశారని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. పాదయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా పెద్దతామరాపల్లి నుంచి కర్లపూడి వరకు తిలక్‌తో పాటు ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి తదితరులు పాదయాత్ర చేపట్టారు. అనంతరం కర్లపూడి సర్పంచ్ తమిరె రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో జగనన్న ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీలో అవకాశం ఇవ్వకపోవడంతో ప్రజా క్షేత్రంలోకి వచ్చారని గుర్తు చేశారు. తాను విన్న, చూసిన సమస్యల పరిష్కారానికి నవరత్నాలు రూపొందించి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి ప్రతి కుటుంబానికి మేలు చేసే పాలన సాగిస్తున్నారన్నారు. అనంతరం పలువురు మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అంతకుముందు కర్లపూడిలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, తమిరె రాజు, బి.తిరుపతిరావు, మడపాల సంజీవరావు, చిన్న జోగారావు, అంబోడి విష్ణు, రమణ, బార్నాన బాలక్రిష్ణ, పొందల లచ్చయ్య, రోణంకి ధర్మారావు, టొంప రామారావు, నందిగాం మహేష్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో..

ప్రజాసంకల్ప పాదయాత్ర ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా కోటబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం జగన్ పరిపాలన వర్థిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, సర్పంచ్ సుంకరి జనార్దనరావు, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు చెంచులు, అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, నాయకులు రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల చొరవతో వలసల నివారణ



మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

వజ్రపుకొత్తూరు రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారణ సాధ్యమవుతుందని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. పల్లిసారధిలో సోమవారం సామాజిక తనిఖీ గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలతో మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలను గుర్తించేందుకు చేపడుతున్న సామాజిక తనిఖీలతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. కాగా కొంతమంది మహిళలు ఉపాధి హామీ బిల్లులు చెల్లింపులతో పాటు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. బిల్లులు చెల్లింపులలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు హేమంత్, సామాజిక తనిఖీ బృంద సభ్యులు ఉన్నారు.

గ్రామీణ క్రీడాకారులు రాణించాలి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వజ్రపుకొత్తూరు: గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. గోవిందపురం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గ్రిగ్స్ పోటీలను సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ పోటీల్లో కబడ్డీ బాలుర సీనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో జెడ్పీ పాఠశాల పాతటెక్కలి, ఎంజేపీ పాఠశాల అక్కుపల్లి విద్యార్థులు నిలిచారు. అలాగే జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నగరంపల్లి, డోకులపాడు ఉన్నత పాఠశాలలు నిలిచాయి. బాలికల సీనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వజ్రపుకొత్తూరు, డోకులపాడు పాఠశాలలు, జూనియర్స్ విభాగంలో వజ్రపుకొత్తూరు, దేవునల్తాడ నిలిచాయి. స్థానిక హెచ్ఎం కె.హరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు డి.దాశరధి, బి.వెంకటరావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జి.లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు, కె.వి.భగవాన్, జిల్లా వ్యాయామ విద్యాధి కారి తవిటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, గజేంద్ర, పద్మలోచన, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగి నిజాయితీ



యువకుడికి సెల్‌ను అందజేస్తున్న సాయిరాం

కాశీబుగ్గ: చినంచల గ్రామానికి చెందిన పినకాన సాయిరాం పలాస విద్యుత్ ఈఆర్‌ఓ కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. సోమవారం రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా మార్కెట్‌లో ప్రస్తుతం రూ.30 వేల విలువైన అప్పో టెన్‌ప్రో మోడల్ సెల్‌ఫోన్ అతనికి దొరికింది. ఇంతలో సెల్‌ను పడేసుకున్న ఓ వస్త్ర దుకాణంలో పని చేస్తున్న యువకుడు దాని కోసం వెతుకుతున్నాడు. సెల్ సాయిరాం వద్ద ఉన్నట్టు తెలుసుకుని అతన్ని అన్ని ఆధారాలతో సంప్రదించాడు. దీంతో యువకుడికి సెల్‌ను అందజేశారు.

శివాలయాల్లో కార్తీక సందడి

కంచిలి: మండలంలో శివాలయాలు సోమవారం వేకువజాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి. ఉత్కళాంధ్రుల సంప్రదాయం ప్రకారం కార్తీకం సందడి గౌరీపౌర్ణమి నుంచి మొదలైంది. గడచిన సోమవారం నుంచి భక్తులు పూజలు చేస్తున్నారు. అందులో భాగంగా రెండో సోమవారం కూడా శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి.

శైవక్షేత్రాల్లో భక్తుల పూజలు

ఇచ్ఛాపురం రూరల్: ఉత్కళాంధ్రుల కార్తీక రెండో సోమవారం సందర్భంగా మండలంలోని పలు శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిక్కోలు ప్రాంతంలో ఉండే ఒడియా ప్రజలు గౌరీ పౌర్ణమి నుంచి కార్తీక పౌర్ణమి వరకు నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కార్తీకమాసం పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

కార్తీక పూజలకు వెయ్యి లింగాల శివక్షేత్రం సిద్ధం



శివలింగాలను ఏర్పాటు చేసిన దృశ్యం

కోటబొమ్మాళి: చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలోని పంచదామ శివక్షేత్రం కార్తీక పూజలకు సిద్ధమైంది. ఏటా కార్తీకమాసంలో ఈ ఆలయం ఆవరణలో వెయ్యి శివలింగాలను ప్రతిష్ఠించి భక్తులతో పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 14వ తేదీ నుంచి కార్తీక పూజలకు ఆలయాన్ని సిద్ధం చేసినట్టు ధర్మకర్త ఉప్పాడ కనకరాజు తెలిపారు.

కళాకారుడు తెప్పలకు సన్మానం



సత్కారం పొందుతున్న కృష్ణమూర్తి

కాశీబుగ్గ: శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీకాకుళం బాపూజీ కళామందిరంలో జరిగిన రాష్ట్ర స్థాయి నాటిక పోటీల్లో నటించినందుకు పలాసకు చెందిన జనజాగృతి సాహితీ సంస్థ గౌరవ అధ్యక్షుడు, నటుడు, కళాకారుడు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సమాఖ్య అధ్యక్షుడు చిట్టి వెంకటరావు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.ఎం.జె. బాబు, ఏపీ నాటక కళా పరిషత్ సమాఖ్య అధ్యక్షుడు బుద్దా వెంకటరామారావు, గౌరవ అధ్యక్షుడు రామలింగస్వామి కృష్ణమూర్తిని సన్మానించి గౌరవించారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

మందస: ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. భైరిసారంగపురంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందివ్వడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు మెరుగైన వైద్యం అందివ్వడానికే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని.. ఇది నిరంతర ప్రక్రియన్నారు. గుర్తించిన వ్యాధులకు భవిష్యత్‌లో ఇంటి వద్దకే మందులను కూడా పార్శిల్ ద్వారా అందివ్వడానికి కృషి చేస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, తహసీల్దార్ బడే పాపారావు, సర్పంచ్ రట్టి సరస్వతి, ఎంపీటీసీ సభ్యురాలు మట్ట లక్ష్మమ్మ, సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దల్లి జానకీరావురెడ్డి, మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు ఆదర్శనీయం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: బడుగు బలహీన వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా, ఉద్దాన రైతు పక్షాన నిలిచి శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటాల్లో అమరులైన వారి త్యాగాలు ఆదర్శనీయమని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాశ్ అన్నారు. మర్రిపాడు గణపతినగర్‌లో సోమవారం ఉద్దాన ఉద్యమ యోధుడు తామాడ గణపతి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మారక స్థూపం వద్ద విప్లవ జోహార్లతో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు పోతనపల్లి కుసుమ, రైతు కూలీ సంఘ నాయకులు ఆర్.మాధవరావు, మాట్లాడుతూ.. శ్రీకాకుళ సాయుధ పోరాటంలో అనేక మంది ఉద్దాన ఉద్యమ నాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అనంతరం శ్రీకాకుళ సాయుధ సమర యోధుల నెత్తిటి స్మృతికి నివాళిగా ఈ నెల 22న చేపట్టనున్న 45వ స్మారక సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రజా సంఘాల నాయకులు తాతారావు, కుత్తుం ఢిల్లీశ్వరరావు, కామారాజు ఉన్నారు.

ఉపాధ్యాయుడికి సత్కారం



మధుబాబును సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఎ.మధుబాబు అమెరికాలోని నార్త్ కరోలినాలోని గ్రీన్స్ బోరో యూనివర్సిటీలో ఆరు వారాలు శిక్షణ భాషానైపుణ్యంపై శిక్షణ తీసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకొని ఇటీవల పాఠశాలలో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన్ని ఘనంగా సత్కరించారు. శిక్షణ ద్వారా ఆంగ్ల భాషలో నేర్చుకున్న భాషా నైపుణ్యాలను విద్యార్థులకు అందజేస్తానని సన్మాన గ్రహీత మధుబాబు చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు వైకుంఠరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యం కోసం రూ.30 వేల సాయం



సాయాన్ని అందజేస్తున్న సభ్యులు

కాశీబుగ్గ: పలాసకు చెందిన యువకుడు మద్ది సంతోష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీవాసవి సేవాసమితి సభ్యులు 30 వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్‌కి వైద్యం కోసం అందజేశారు. వైశ్యసంఘం యువజన అధ్యక్షుడు కోట్ని విజయ, ఉపాధ్యక్షుడు పెంట శ్రీను, కార్యదర్శి మల్లా షణ్ముఖ, రత్నాకర్, కొత్త కోట రాజు, సకలాభక్తుల గిరి ఉన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి ఉన్నత పాఠశాలలో చేపడుతున్న నాడు-నేడు పనుల ప్రగతిపై గ్రామస్తులు సోమవారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పాఠశాలకు అదనపు భవనాలు, వంట గది, మరుగుదొడ్లు, రక్షణగోడ, భవనాల మరమ్మతులకు రూ.1.30 కోట్లు మంజూరు చేసింది. అయితే ఈ నిధులతో కొంతవరకు పనులు జరిగి అర్ధాంతరం నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. వెంటనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బర్రి పురుషోత్తం తదితరులు కోరారు.